WWW.EPAPER.MAHADAILY.COM

మహా పత్రిక

ఖమ్మం

భద్రాద్రి కొత్తగూడెం

27-12-2024



## నిధులు పుష్కలం..! నిబంధనలు కఠినం

- దినసరి కూలీ పెంచుతూ ఆదేశాలు
- చేస్తున్న పనిపై నిఘా పెంపు
- తేడా వస్తే అధికారులు ఉద్యోగం వూస్టింగ్

ఉపాధి హామీ పనులకు కేంద్ర ప్రభుత్వం నిధులను పుష్కలంగా మంజూరు చేయనుంది. ఉపాధి హామీ పథకం లో కూలీల భాగస్వామ్యంతో చేసే పనుల్లో వారిపై కేంద్రం చూపించింది. దినసరి కూలీలు పెంచడంతోపాటు పని రోజుల కూడా కల్పించేందుకు చర్యలు చేపట్టింది.

05



## ప్రజా సంక్షేమానికి కట్టుదిట్టమైన చర్యలు

- 4 సంవత్సరాలలో 20 లక్షల ఇండ్ల నిర్మాణం
- భూ భారతి చట్టం ద్వారా భూ సమస్యల పరిష్కారం
- రెండు లక్షల వరకు రుణాలను మాఫీ చేశాం
- రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి

02



## అరుణ పతాకాలతో అరుణావర్ణమైన ఖమ్మం

- శత వసంతాల సందర్భంగా ఎర్ర కవాత్
- సీనియర్ కమ్యూనిస్టు నాయకులకు సన్మానం
- కమ్యూనిస్టుల పోరాటం చారిత్రాత్మకం. పువ్వాడ. నాగేశ్వరరావు

02

# డైట్‌కు మహార్దశ

**మంత్రి తుమ్మల కృషితో మారిన విద్యార్థుల దిశ.. | 8.62కోట్ల అభివృద్ధి పనులకు నేడు శ్రీకారం**



జిల్లా కేంద్రమైన ఖమ్మంలోని డైట్ కళాశాలకు మహార్ధశ లభించింది. కాంగ్రెస్ ప్రభుత్వం విద్యకు అధిక ప్రాధాన్యతనిస్తున్న క్రమంలో ఇటీవల కాలంలో రాష్ట్రవ్యాప్తంగా పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు క్షేత్రస్థాయికి చేరుతున్నాయి. రాష్ట్రంలోని రెండు కళాశాలలకు సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ హెూదా లభించగా... అందులో ఖమ్మం నగరంలోని డైట్ కళాశాల ఒకటి. ఈ నేపథ్యంలో నిధులు తీసుకొచ్చి వాటిని అభివృద్ధి చేసేందుకు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కంకణం కట్టుకున్నారనే చెప్పుకోవచ్చు. జిల్లా విద్యా శిక్షణ సంస్థ (డిస్ట్రిక్ట్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఎడ్యుకేషన్ అండ్ ట్రైనింగ్) ఖమ్మంలో 1990-91 సంవత్సరంలో ప్రవేశపెట్టబడింది. దీని ప్రధాన ఉద్దేశం జిల్లా స్థాయిలో విద్యా శిక్షణ కార్యక్రమాలను ప్రోత్సహించటం కోసం నెలకొల్పారు. అప్పుడు టిటిసి కోర్సు ఒక సంవత్సరం గా ఉండేది 150 సీట్లు ఉండేవి. ఈ సంస్థ అప్పటి నుండి ఉపాధ్యాయ శిక్షణకు ప్రాముఖ్యత ఇచ్చి, నాణ్యమైన విద్యావ్యవస్థను స్థాపించేందుకు దోహదపడింది.

08



ఖమ్మం, మహా

02
FOLLOW: @ANNTELUGU
27-12-2024
WWW. EPAPER.MAHAADAILY.COM
భద్రాద్రి కొత్తగూడెం
మహా పత్రిక
ANN తెలుగు

# అరుణ పతాకాలతో అరుణావర్ణమైన ఖమ్మం




**ఖమ్మం, డిసెంబరు 26, మహా:** భారత కమ్యూనిస్టుపార్టీ (సి.పి.ఐ) శత వసంతంలోకి అడుగిడుచిన సందర్భంగా గురువారం ఖమ్మంనగరంలో నిర్వహించిన ప్రదర్శనతో ఖమ్మం ప్రధాన రహదారి అరుణావర్ణమైంది. వంద సంవత్సరాలకు గుర్తుగా జనసేవాదళ్ కార్యకర్తలు వందమంది అరుణ పతాకాలను చేబూని ప్రదర్శన అగ్రభాగన కవాత్ చేశారు. ప్రజలను అకట్టుకున్నది. రెడ్ షర్ట్ వలంటీర్ల తరువాత ఖమ్మం జిల్లా నలుమూలల నుంచి పెద్ద సంఖ్యలో వచ్చిన మహిళా కోలాట దళాలు ప్రదర్శనలో పాల్గొన్నాయి. సి.పి.ఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు, సి.పి.ఐ రాష్ట్ర కార్యదర్శివర్గసభ్యులు బాగం హేమంతరావు, జిల్లా సహాయ కార్యదర్శిదండి సురేష్, రాష్ట్ర కంట్రోల్ కమీషన్ ఛైర్మెన్ మహ్మద్ మౌలానా తదితరులు ఓపెన్ టాప్ జీపులో ప్రజా ప్రదర్శన ముందు సాగగా వేలాది మంది ప్రజలు పాల్గొన్నారు. పాత ధర్నాచౌక్ నుంచి ప్రారంభమైన ప్రదర్శన జెడ్పీసెంటర్, పాతబస్టాండ్, మయూరి సెంటర్ పెవిలియన్ గ్రౌండ్ మీదుగా భక్తరామదాస్ కళాక్షేత్రానికి చేరుకున్నది. సిపిఐజాతీయ ఉపప్రధాన కార్యదర్శి అమరజీవి నల్లమల గిరిప్రసాద్ విగ్రహం వద్ద జెండాను కూనంనేని ఆవిష్కరించారు.

## సీనియర్ కమ్యూనిస్టు నాయకులకు సన్మానం

భారత కమ్యూనిస్టుపార్టీ శతవసంతంలోకి అడుగిడుతున్న సందర్భంగా సుదీర్ఘకాలం కమ్యూనిస్టుపార్టీ నాయకులుగా, ప్రజా ప్రతినిధులుగా పనిచేసిన వారిని ఆవిర్భావ సందర్భంగా స్థానిక భక్తరామదాసు కళాక్షేత్రంలో సన్మానించారు. శాసనసభ్యునిగా, శాసనమండలి సభ్యునిగా ఉమ్మడి ఖమ్మం జిల్లా కార్యదర్శి నుంచి సి.పి.ఐ జాతీయ కార్యవర్గసభ్యుని వరకు పనిచేసిన పువ్వాడ నాగేశ్వరరావును సి.పి.ఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, బాగం హేమంతరావు, దండి సురేష్ తదితరులు సన్మానించారు. అలాగే మహ్మద్ మౌలానాను, డాక్టర్ పారుపల్లి గోర్కీ, బోజెడ్ల సూర్యారావు, వేమిరెడ్డి రామిరెడ్డి, చింతకాయల వెంకటేశ్వర్లు, గడల సరస్వతి, బోడపోతుల లక్ష్మయ్య, తూము సుశీల, పుచ్చకాయల నీలమ్మ, పారుపల్లి రాఘవులు, పయ్యావుల లింగయ్యలను సి.పి.ఐ రాష్ట్ర, జిల్లా నాయకులు సన్మానించారు.సాయుధ తెలంగాణ పోరాటంలోను ఆతరువాత పార్టీ నిర్వహించిన అనేక ప్రజా ఉద్యమాలలో పాల్గొన్నారని వారిని సన్మానించడం ఆనందానిస్తుందని కూనంనేని తెలిపారు.

## కమ్యూనిస్టుల పోరాటం చారిత్రాత్మకం

కమ్యూనిస్టుల పోరాటం చారిత్రాత్మకమని, సర్వం త్యాగాల మయని సి.పి.ఐ సీనియర్ నాయకులు పువ్వాడ నాగేశ్వరరావు తెలిపారు. 99 ఏళ్ళ సుదీర్ఘ ప్రస్థానంలో కమ్యూనిస్టుపార్టీ అనేక ఆటు పోట్లను నిర్బంధాలను ఎదుర్కొన్నదని ఆయన అన్నారు. 100 సంవత్సరంలో అడుగిడుతున్న సందర్భంగా ఖమ్మం నగరంలోని ఇందిరానగర్ సి.పి.ఐ పైలాన్ వద్ద అరుణ పతాకాన్ని ఆవిష్కరించారు. వందో సంవత్సరంలోకి అడుగిడుతున్న సందర్భంగా పువ్వాడ భారీ కేక్ను కట్ చేశారు. ఈ సందర్భంగా పువ్వాడ మాట్లాడుతూ 1926 డిసెంబర్ 26న కాన్పూర్ లో సి.పి.ఐ ఆవిర్భవించిందని బ్రిటీష్ ప్రభుత్వం సి.పి.ఐ నాయకులపై అనేక నిర్బంధాలను ప్రయోగించదని అనేక కుట్రకేసులు పెట్టిందని ఆయన తెలిపారు. సి.పి.ఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు, రాష్ట్ర సమితిసభ్యులు జమ్ముల జితేందర్రెడ్డి, యర్రాబాబు, ఎస్.కె. జానిమియా తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా సంక్షేమానికి కట్టుదిట్టమైన చర్యలు

## 4 సంవత్సరాలలో 20 లక్షల ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం

**ఖమ్మం,మహా డిసెంబర్ 26:** ఇందిరమ్మ రాజ్యంలో ప్రజా సంక్షేమానికి కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నామని రాష్ట్ర రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు.గురువారం మంత్రి పొంగులేటి సత్తుపల్లి నియోజక వర్గం లో పర్యటించారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ ఇందిరమ్మ ప్రభుత్వంలో పేద ప్రజల కోసం ఇచ్చిన హామీలతో పాటు ప్రజలకు ఉపయోగపడే ఇతర పనులను సైతం చేస్తుందని అన్నారు. గత ప్రభుత్వం ఆర్థికంగా నష్టం చేస్తూ భారీగా అప్పులు చేసినప్పటికీ సాకులు చెప్పకుండా ప్రాధాన్యత క్రమంలో కార్యక్రమాలఅమలు చేస్తున్నామని అన్నారు. రైతులకు ఇచ్చిన మాట ప్రకారం రెండు లక్షల వరకు రుణాలను మాఫీ చేశామని, రాష్ట్రంలోని 25 లక్షల పైగా రైతులకు 21 వేల కోట్ల రుణమాఫీ చేశామని, సన్న వడ్లకు క్వింటాల్ 500 రూపాయల బోనస్ ఇచ్చామని, పేద విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించేందుకు డైట్ చార్జీలు 40 శాతం, పిల్లల కాస్మోటిక్ ఛార్జీలను 200 శాతం పెంచడం జరిగిందని అన్నారు. గతంలో 2004 నుంచి 2014 వరకు ఇందిరమ్మ రాజ్యంలో తెలంగాణ ప్రాంతంలో 25 లక్షల 30 వేల ఇందిరమ్మ ఇండ్లు నిర్మిస్తే , గత ప్రభుత్వ హయాంలో రెండు పడక గదుల ఇండ్ల పేరిట ప్రజల చిరకాల కోరికను విస్మరించారని అన్నారు. కార్యక్రమంలో ఎంపి రామ సహాయం రఘురాం రెడ్డి మాట్లాడుతూ ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు గ్యారెంటీలను అమలు చేస్తున్నామని, ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా పేదలకు ఇల్లు అందించడం జరుగుతుందని అన్నారు. ఎమ్మెల్యే కోరిన విధంగా 33 ఊర్లకు కొంతమేర ఎంపీ నిధులతో, మరికొన్ని ప్రధానమంత్రి గ్రామ సడక్ యోజన నిధులతో చేసేందుకు చర్యలు తీసుకుంటానని అన్నారు.ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ అభివృద్ధి సంస్థ ఛైర్మన్ మువ్వా విజయ్ బాబు, మార్కెట్ కమిటీ ఛైర్మన్, కల్లూరు ఆర్డీఓ రాజేందర్, తహసీల్దార్లు, పంచాయతీ రాజ్ ఈ. ఈ. రాంకోటి, డి.ఈ. రాంబాబు, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

### 20 లక్షల ఇందిరమ్మ ఇండ్లు

మన ఇందిరమ్మ రాజ్యంలో మొదటి సంవత్సరంలోనే ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి 3500 చొప్పున మొత్తం 4 లక్షల 50 వేల ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చే కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని అన్నారు. రాబోయే 4 సంవత్సరాలలో 20 లక్షల ఇందిరమ్మ ఇండ్లు నిర్మిస్తున్నామని అన్నారు. పాలేరుతో సమానంగా సత్తుపల్లి నియోజకవర్గానికి ఇండ్లు మంజూరు చేస్తానని అన్నారు. పేద రైతులకు ఉన్న భూమికి భరోసా కల్పించేందుకు భూభారతి- 2024 చట్టం తెచ్చుకున్నామని అన్నారు. రాబోయే రెండు, మూడు నెలల్లో భూముల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని అన్నారు.పెనుబల్లి లో మెయిన్ రోడ్ విస్తరణ, డ్రైయిన్ల నిర్మాణం సంబంధించి నిధులు మంజూరు చేస్తామని అన్నారు. మీ సేవా కేంద్రం మంజూరు చేస్తానని, పెనుబల్లి ప్రెస్ క్లబ్ కోసం ప్రతిపాదనలు అందించాలని, పెనుబల్లి గ్రామపంచాయతీని నగర పంచాయతీగా అందరి ఆమోదంతో చేస్తామని అన్నారు.

# డబ్బులు డిమాండ్ చేస్తున్న విలేకరిపై కేసు నమోదు

**బోనకల్,డిసెంబర్26,మహా:** బెదిరింపులకు పాల్పడి డబ్బులు డిమాండ్ చేస్తున్న మండలానికి చెందిన నవ తెలంగాణా పత్రిక విలేకరి తేనే వెంకటేశ్వర్లు పై మండలంలోని గోవిందాపురం ఎల్ గ్రామానికి చెందిన ఉమ్మినేని రమేష్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు బోనకల్లు ఎస్సై మధుబాబు తెలిపారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ డిసెంబర్ 20 న సత్తుపల్లి కోర్టు పనిపై తన సహచరులతో వెళ్తున్న సమయంలో కోర్టు కు వెళ్లకుండా అడ్డు పడేందుకు గోవిందాపురం ఎల్ గ్రామానికి చెందిన యర్రబోయిన సాయిచరణ్ అనే వ్యక్తి ఉద్దేశపూర్వకంగా గొడవ పడేందుకు తవ ద్విచక్రవాహనం అడ్డు పెట్టి అసభ్యకరమైన భాషలో దుర్భాషలాడరని, ఇది ఇలా ఉండగా మరుసటి రోజు డిసెంబర్ 21 ఉదయం 10.00 గంటల సమయ ములో అదే మండలానికి చెందిన రిపోర్టర్ తెనే వెంకటేశ్వర్లు అనే వ్యక్తి ఉమ్మినేని రమేష్ ఇంటికి వచ్చి 50 వేలు డబ్బులు ఇవ్వాలని డిమాండ్ చేశాడని, ఇవ్వకుంటే నీ అంతుచూస్తా అని బెదిరించినా డని, దీనిని దృష్టిలో పెట్టుకొని యర్రబోయిన సాయి చరణ్ అనే వ్యక్తిని తుపాకి బెదిరించానని ఎటువంటి ఆధారాలు లేకుండా తనపై తప్పుడు వార్తలు రాసి నాదగ్గర దౌర్జన్యముగా డబ్బులు గుంజాలని భౌతికంగా అంతమొందించాలని గ్రామస్తులను రెచ్చగొడుతూన్నాడని ఫిర్యాదు చేసినట్లు పేర్కొన్నారు... తప్పుడు వార్తలు వ్రాస్తున్న తేనే వెంకటి పై చర్యలు తిసుకోవాలని,అదేవిధంగా కోర్టు కు వెళ్లే సమయంలో ఇబ్బందులు గురి చేసిన,యర్రబోయిన సాయిచరణ్ పై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో కోరారు. ఇదే విషయమై ఎస్ఐ మధుబాబును వివరణ కోరగా ఫిర్యాదుపై గురువారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

అధికారంలోకి రాగానే ధరణి పోర్టల్ ను రద్దుచేసి మెరుగైన రెవిన్యూ వ్యవస్థను బలోపేతం చేస్తామని ఎన్నికలలో పదేపదే చెప్పిన కాంగ్రెస్ నేతలు అనుకున్నట్లుగా ధరణి కి చరమగీతం పాడి భూ భారతి చట్టానికి స్వాగతం పలికారు. ధరణి కారణంగా సమస్యలు పరిష్కారం కాకపోవడం సంవత్సరాల తరబడి రైతులు ఎదురు చూడటం మరెన్నో సమస్యలు ఉత్పన్నమైన నేపథ్యంలో ధరణిని బంగాళాఖాతంలో పడేస్తున్నామని, అన్నట్లే ప్రభుత్వం ఇటీవల అసెంబ్లీలో భూ భారతి పేరిట ఆర్వోఆర్-2024 చట్టాన్ని ఆమోదించింది. దీంతో రెవెన్యూ వ్యవస్థలో నవశకం మొదలైంది.



భద్రాద్రి కొత్తగూడెం, మహా

# భూ భారతికీ నవశకం

## అన్నదాతలలో హర్షాతిరేకాలు.. సాదా బైనామాలకు మోక్షం



- రైతులకు చేరువలో రెవెన్యూ సేవలు
- ఆర్డీఓ, కలెక్టర్ స్థాయిలో ఆఫిళ్ల వ్యవస్థ
- అన్ని సమస్యలకు కొత్త చట్టంతో చెక్
- రైతుల పదేళ్ల నిరీక్షణకు ఉపశమనం
- ప్రజా ప్రభుత్వంలో తీరనున్నా రైతుల కష్టాలు

### పదేళ్ల నిరీక్షణకు ఉపశమనం

2020 సంవత్సరంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వం ధరణి పోర్టల్ ను తీసుకొచ్చింది. అందులో అన్ని రకాల ఆప్షన్స్ లేకపోవడంతో రైతులు ఇబ్బందులు పడ్డారు. ముఖ్యంగా సాదా బైనామాలు కలిగిన రైతులు పడ్డ బాధలు వర్ణనాతీతం. గత ప్రభుత్వానికి అధికారులకు ఎన్నిసార్లు విజ్ఞప్తి చేసినప్పటికీ ఫలితం లేకపోవడంతో ఆశలు వదులుకున్నారు. భూ భారతితో జిల్లాలో రైతుల పదేళ్ల నిరీక్షణకు ఉపశమనం కలగనుంది.

### అన్నదాతలలో హర్షాతిరేకాలు

భూభారతి చట్టం 2024 ద్వారా ఏళ్ల తరబడి తమ సమస్యల పరిష్కారానికై ఎదురుచూస్తున్న రైతులకు ఉపశమనం లభించనుంది. ప్రభుత్వం కూడా భూ భారతితో సాదా బైనమాల సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇవ్వడం తో రైతులు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు. ప్రజా ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూభారతి ద్వారా పరిష్కారం లభించనుం డంతో రైతంగానికి నవ శకం మొదలైందని హర్షాతిరేకాలు వ్యక్తం అవుతున్నాయి.

### సాదా బైనామాలకు మోక్షం

భూ భారతితో సాదాబైనామాల ద్వారా భూములు కొనుగోలు చేసిన రైతుల ఆశలు నెరవేరనున్నాయి. భూములకు సంబంధించి రికార్డుల లేకపోవడం, పట్టా దారులుగా గుర్తించలేని పరిస్థితులు నెలకొనడం వంటి కారణాలతో ప్రభుత్వం అందిస్తున్న పథకాలకు దూరమవుతూ వస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తీసు కొచ్చిన తెలంగాణ భూ భారతి బిల్లు - 2024తో వారి నిరీక్షణకు తెరప డనుంది. అసెంబ్లీలో రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివా సరెడ్డి ప్రవేశ పెట్టిన ఆర్వోర్ చట్టం - 2024 బిల్లుతో ఖమ్మం జిల్లాలో 1,11,449, భద్రాద్రి కొత్తగూడెంలో 62,511 మంది సాదాబైనామాల దరఖాస్తుదారుల సమస్యలు పరిష్కారం కానున్నాయి.

### రైతులకు చేరువలో రెవెన్యూ సేవలు

కాంగ్రెస్ ప్రభుత్వం సాదా బైనామాల సమస్య భూభారతితో పరిష్కరించేందుకు కంకణం కట్టుకుంది. ఆన్లైన్లో దరఖాస్తు చేసుకొని పెండింగ్‌లో ఉన్న సాదా బై నామాలను క్రమబద్ధీకరణ చేయనున్నట్లు ప్రభుత్వం పేర్కొంది. సరైన విచారణతో రిజిస్ట్రేషన్ చేసిన వెంటనే మ్యుటేషన్ అప్పీళ్ళకు అవకాశం ఉంది. వివాదాలు డబుల్ రిజిస్ట్రేషన్లు లేకుండా చర్యలు తీసుకుంటున్నారు.

# గ్రామాల అభివృద్ధి ప్రభుత్వ లక్ష్యం

**పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు కట్టిస్తాం..**

**పలు ప్రాజెక్టులు ప్రారంభించిన మంత్రి పొంగులేటి**



**అశ్వారావుపేట, డిసెంబర్ 26, మహా:** తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి గురువారం అశ్వారావుపేట నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు. దమ్మపేట మండలం నాచారం గ్రామంలో రూ.20 లక్షల నిధులతో నిర్మితమైన గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని మంత్రి ప్రారంభించారు. అదేవిధంగా, గున్నేపల్లి గ్రామంలో కూడా నూతన గ్రామ పంచాయతీ కార్యాలయ భవనాన్ని ప్రారంభించారు. దమ్మపేట ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో ఇందిరమ్మ మోడల్ హౌస్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లను ప్రభుత్వమే కట్టిస్తుందని అన్నారు. అశ్వారావుపేట నియోజకవర్గంలో గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని, మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి, అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ, రాష్ట్ర నీటిపారుదల అభివృద్ధి సంస్థ చైర్మన్ మువ్వా విజయబాబు పాల్గొన్నారు. కార్యక్రమాల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు, పలు శాఖల అధికారులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మంత్రి పొంగులేటి ఆకస్మిక తనిఖీ



**అశ్వారావుపేట/దమ్మపేట, డిసెంబర్ 26, మహా:** దమ్మపేట మండల రెవెన్యూ కార్యాలయాన్ని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి గురువారం అకస్మికంగా తనిఖీ చేశారు. కార్యాలయంలోని రికార్డులను పరిశీలించి, కార్యాలయం ద్వారా ప్రజలకు అందుతున్న సేవల పై ఇన్‌చార్జ్ ఎమ్మార్వోను ప్రశ్నించారు. రికార్డుల్లో పొందుపరిచిన వివరాల ప్రకారం నేరుగా బాధితులకు ఫోన్ చేసి అందుతున్న సేవల గురించి మంత్రి ఆరా తీశారు. ఎవరైనా డబ్బులు డిమాండ్ చేశారా అని బాధితులను అడిగి తెలుసుకున్నారు. పర్యటన సమయంలో కొందరు అధికారులు గైర్హాజరు కావడంతో మంత్రి అసహనం వ్యక్తం చేశారు. కార్యాలయ కార్యకలాపాలను మెరుగుపరచాలని అధికారులను ఆదేశించారు.

## ఎర్రోళ్ల శ్రీనివాస్ అరెస్ట్ అప్రజాస్వామికం: మాజీ ఎంపీ నామ



**ఖమ్మం సిటి, డిసెంబర్ 26, మహా:** బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు, ఎస్సీ ఎస్టీ కమిషన్ మాజీ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్ అరెస్ట్‌ను బీఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు ఖండించారు. కనీసం నోటీసు కూడా ఇవ్వకుండా కుటుంబసభ్యులకు సమా చారం ఇవ్వకుండా అరెస్ట్ సరికాదు అన్నారు. తెలంగాణ విద్యార్థి ఉద్యమ నాయకుడిగా, దళిత, బహుజన వర్గాల హక్కుల కోసం నిస్వార్థంగా పని చేస్తున్న శ్రీనివాస్‌పై అక్రమ కేసులు పెట్టి అరెస్ట్ చేయడం అప్రజా స్వామికమని, ఇది ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని ఆయన విమర్శించారు. ఎర్రోళ్ల శ్రీనివాస్ పై పెట్టిన కేసులను ఎత్తివేసి వెంటనే విడుదల చేయాలని నామ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## కామ్రేడ్లు చరితార్థులు

### సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అయోధ్య



**మణుగూరు, డిసెంబర్ 26, మహా:** భారత కమ్యూనిస్టు పార్టీ ఆవిర్భవించి వంద సంవత్సరాలు అవుతున్న సందర్భంగా గురువారం ఘనంగా ఆవిర్భావ వేడుకలు నిర్వహించారు. గ్రామ గ్రామాన ఎర్రజెండాలు తోరణాలు అలంకరించి 50 పతాకాలను ఎగురవేశారు. అనంతరం సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి అయోధ్య మాట్లాడుతూ కమ్యూనిస్టు పార్టీ 1925 ఉత్తరప్రదేశ్ లోని ఖాన్పూర్లో ఎంఎన్ రాయ్ ఆధ్వర్యంలో ఏర్పాటు అయిందని, నాడు దేశ స్వాతంత్రం కోసం మొదలుకొని నేడు తెలంగాణ సాయుధ పోరాటం వరకు అడుగడుగున పేద ప్రజల సంక్షేమం కోసం వారి హక్కుల కోసం సమానత్వం కోసం నిత్యం పోరాటం కొనసాగిస్తూనే ఉందని వారన్నారు. 28వ తేదీన మణుగూరులో జరుగు పినపాక నియోజకవర్గం జనరల్ బాడీ సమావేశాన్ని జయప్రదం కు ప్రతి ఒక్కరూ తరలి రావాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పినపాక నియోజకవర్గ కార్యదర్శి స రెడ్డి పుల్లారెడ్డి మహిళా సమైక్య జిల్లా కార్యదర్శి మున్న లక్ష్మీ కుమారి ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు ఆర్ లక్ష్మీనారాయణ, సిపిఐ మణుగూరు మండల కార్యదర్శి జంగం మోహన్ రావు పాల్గొన్నారు.

## బొగ్గు ఉత్పత్తిలో రక్షణకు తొలి ప్రాధాన్యత ఇవ్వాలి



**మణుగూరు, డిసెంబరు 26, మహా:** సింగరేణి కాలరీస్ డైరెక్టర్ వేంకటేశ్వర రెడ్డి అధికారిక పర్యటనలో భాగంగా గురువారం మణుగూరు ఏరియా కు విచ్చేసి ఏరియా జనరల్ మేనేజర్ దుర్గం రామచందర్ తో కలసి పికేఓసీ-2, పీకేఓసి-4 మణుగూరు ఉపరితల గనులను సందర్శించారు. క్వారిలో జరుగుతున్న బొగ్గు ఉత్పత్తిని, యంత్రాల ద్వారా బొగ్గు లోడింగ్ ప్రక్రియను పరిశీలించారు. అనంతరం ఆయన ఉపరితల గని అధికారులతో జరిగిన సమీక్షా సమావేశంలో మాట్లాడుతూ మణుగూరు ఏరియాలో భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకొని బొగ్గు ఉత్పత్తికి నిర్దిష్టమైన ప్రణాళికలు వెంటనే రూపొందించుకోవాలన్నారు. బొగ్గు ఉత్పత్తి ప్రక్రియలో పూర్తి స్థాయిలో రక్షణ పాటిస్తూ 2024-25 వార్షిక బొగ్గు ఉత్పత్తి లక్ష్యమైన 127.6 లక్షల టన్నుల నాణ్యమైన బొగ్గు ఉత్పత్తి చేస్తూ ఏరియాకు నిర్దేశించిన బొగ్గు, ఓబి లక్ష్యాలను చేరుకునేందుకు రోజు వారిగా లక్ష్యాలను సాధించాలన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్ఓ టు జిఎం డి. శ్యామ్ సుందర్, పీకేఓసి పిఓ లక్ష్మీపతి గౌడ్, ఎంఎన్జీ ఓసి పిఓ , శ్రీనివాస చారి, ప్రాజెక్ట్ ఇంజినీర్ పికేఓసి వీరభద్రుడు, ఓసి-2 మేనేజర్ సురేశ్, పికె ఓసి. 4 మేనేజర్ రమణ రెడ్డి ఇతర అధికారులు పాల్గొన్నారు.

## పాలేరు డివిజన్ ప్లీనంను విజయవంతం చేయండి



**పాలేరు, డిసెంబర్ 26,మహా:** ఈనెల 29న సిపిఎం పాలేరు డివిజన్ విస్తృత స్థాయి సమావేశం (ప్లినం) విజయవంతం చేయాలని సిపిఎం పాలే డివిజన్ కార్యదర్శి బండి రమేష్ పిలుపు నిచ్చారు. గురువారం మండల కేంద్రంలోని పద్మా రెడ్డి భవనంలో జరిగిన మండల కమిటీ సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ...ఈనెల 29,ఉదయం 10 గంటలకు సిపిఎం జిల్లా కార్యాలయం సుందరయ్య భవనంలో సమావేశం జరుగుతుందని ఈ సమావేశానికి పార్టీ డివిజన్, మండల కమిటీ సభ్యులు శాఖ కార్యదర్శులు, మరియు ముఖ్యులు హాజరు కావాలని, ఈ సమావేశం లో పార్టీ జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, ఐద్వా రాష్ట్ర నాయకురాలు బుగ్గవీటి సరళ పాల్గొంటారని తెలియజేశారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేస్తానని చెప్పి ఇంతవరకు చేయలేదని ప్రభుత్వం వెంటనే ఆయా బ్యాంకులో ,సొసైటీల పరిధిలో రూ .2.లక్షల రైతు రుణమాఫీని వెంటనే మాఫీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు.యడవల్లి రమణారెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి తోటకూరి రాజశేఖర్, జిల్లా కమిటీ సభ్యులు మల్లెల సన్మతరావు, షేక్. బషీరుద్దీన్, మండల కార్యదర్శి వర్గ సభ్యులు శీలం గురుమూర్తి ,బిక్కసాని గంగాధర్, కర్ణబాబు,గన్య నాయక్, వెంకటేశ్వరరావు, విజయ తదితరులు పాల్గొన్నారు



# నిధులు పుష్కలం..! నిబంధనలు కఠినం

## ఉపాధి కూలీలపై కరుణ చూపిన కేంద్రం

- దినసరి కూలీ పెంచుతూ ఆదేశాలు
- చేస్తున్న పనిపై నిఘా పెంపు
- తేడా వస్తె అధికారులు ఉద్యోగం వూస్టింగ్

**ఖమ్మం, డిసెంబరు 26, మహా:** ఉపాధి హామీ పనులకు కేంద్ర ప్రభుత్వం నిధులను పుష్కలంగా మంజూరు చేయనుంది. ఉపాధి హామీ పథకం లో కూలీల భాగస్వామ్యంతో చేసే పనుల్లో వారిపై కేంద్రం చూపించింది. దినసరి కూలీలు పెంచడంతోపాటు పని రోజులు కూడా కల్పించేందుకు చర్యలు చేపట్టింది. ప్రధానంగా కూలీల సగటు రోజు వారి వేతనాన్ని 300 రూపాయల వరకు పెంచుతూ నిర్ణయం తీసుకుంది. పనిచేసే విషయంలో కూడా ఇప్పటివరకు ఉన్న నాలుగు గంటల పనికంటే అదనంగా మరో అరగంట పనిచేయాలని నిర్దేశించింది. ఇదే క్రమంలో కేంద్రం ఉపాధి హామీ పనుల్లో ఇకనుంచి నిఘా పెంచడంతోపాటు అక్రమాలకు పాల్పడిన అధికారులతో పాటు, పర్యవేక్షణ చేయవలసిన అధికారులపై కూడా చర్యలు తీసుకునేందుకు రంగం సిద్ధం చేసింది. గ్రామీణ స్థాయి నుండి పట్టణ స్థాయి వరకు వివిధ రకాల లో దొరికే పనులపై విజిలెన్స్ అధికారుల తనిఖీని పెంచనుంది.

**ముందుగానే పనులు గుర్తింపు**

గ్రామీణ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు ఉపాధి హామీ పథకం ద్వారా చేపట్టే పనులను ముందుగానే గుర్తించాలని ప్రభుత్వం ఆదేశాలు ఇచ్చింది. గ్రామాల్లో ఏ ఏ ప్రాంతాల్లో ఎలాంటి పనులు చేయాలి, ఆ పనులు చేసేందుకు ఎంత మంది కూలీలు అవసరం ఉంటుంది, ఎంత మేరకు నిధులు ఖర్చవుతాయి, అనేటువంటి పూర్తి వివరాలు ముందుగానే జిల్లాస్థాయి అధికారులు నివేదికలు తయారు చేసుకోవాలి. ఆటు తర్వాత టెక్నికల్ టీం క్షేత్రస్థాయిలో పరిశీలించి క్షేత్రస్థాయి అధికారులు ఇచ్చిన నివేదిక ఖచ్చితమైనదో కాదో ఖరారు చేస్తారు.

**పని కోరితే వెంటనే కల్పించాలి**

ఉపాధి హామీ కూలీలు ఎప్పుడు అడిగిన పని కల్పించేందుకు అధికారులు ఇకనుంచి సిద్ధంగా ఉండాలి. ఇందుకుగాను జిల్లా యూనిట్గా తీసుకొని గ్రామ, మండల, జిల్లా స్థాయిలో చేపట్టే పనులు పని దినాలు వేతనాలు సంబంధించిన వివరాలు ముందుగానే నివేదిక పంపించి అనుమతి కోరాల్సి ఉంటుంది.

**అంచనాలకు మించి ఉపాధి పనులు**

రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాల కంటే అదనంగా పని దినాలను కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వం సిద్ధమైంది. 2024 – 25 ఆర్థిక సంవత్సరంలో 56 లక్షల పనికిరాలను కల్పించాలని ప్రభుత్వం భావించగా, కేంద్ర ప్రభుత్వం మాత్రం 63 లక్షల పని దినాలు కల్పించేందుకు వీలుగా నిధులు మంజూరు చేసింది. దీంతో జిల్లా అధికారులు ఉపాధి కూలీలకు పనులు పెంచడంతోపాటు అభివృద్ధి పనులను వేగవంతం చేసే పనిలో నిమగ్నమయ్యారు.

**లక్ష్యానికి చేరువలో ఖమ్మం**

కేంద్ర ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను చేరుకునేందుకు ఖమ్మం జిల్లా యంత్రాంగం వడివడిగా అడుగులు వేస్తున్నారు. ఇప్పటికే 90 శాతం మేరకు పనులు పూర్తి చేయించారు. జిల్లా వ్యాప్తంగా ఈ ఆర్థిక సంవత్సరంలో దాదాపు 1.85 లక్షల కుటుంబాలు పనిచేయగా ఈ కుటుంబాల నుండి 3.20 లక్షల మంది కూలీలు ఉపాధి పనులు పూర్తి చేశారు. ఇప్పటివరకు వీరందరికీ దాదాపు 170 కోట్లు రూపాయల నిధులు ఖర్చు చేశారు. కేంద్ర ప్రభుత్వానికి ఇచ్చిన అంచనాలకు మించి నిధులు మంజూరు కావడంతో జిల్లా స్థాయి అధికారులు కూడా లక్ష్యానికి చేరువవుతున్నారు.

**ఉద్యోగులపై కఠిన చర్యలు**

ఉపాధి పనుల విషయంలో ఇప్పటివరకు ఉదాసీనంగా వ్యవహరించిన కేంద్ర ప్రభుత్వం ఇకనుంచి ఉపాధి హామీ పనుల్లో ఎటువంటి అక్రమాలు జరిగిన సంబంధిత అధికారులపై కఠిన చర్యలు తీసుకునేందుకు సిద్ధమైంది. ఉపాధి పనులపై ఎప్పటికప్పుడు విజిలెన్స్ అధికారులతో నివేదిక తెప్పించు కోవడంతోపాటు, గ్రామీణ స్థాయి నుండి జిల్లాస్థాయి వరకు జరుగుతున్న పనులను ఎప్పటికప్పుడు ఆన్లైన్లో చూపించాలని ఆదేశాలిచ్చింది. ఆన్లైన్లో పనులకు సంబంధించిన వివరాలను పొందపరిచే విషయంలో తప్పులు చేసే ప్రయత్నం చేసిన వారిపై కూడా చర్యలు తీసుకున్నందుకు ప్రభుత్వం సిద్ధమైంది.

---

## ఉప రాష్ట్రపతి ధనఖర్ ను కలిసిన ఎంపీలు వద్దిరాజు



**ఖమ్మం, డిసెంబర్ 26, మహా:** రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, దీవకొండ దామోదర్ రావు, డాక్టర్ కోవ లక్ష్మణ్ గురువారం ఉదయం ఉప రాష్ట్రపతి జగదీప్ ధనఖర్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. రంగారెడ్డి జిల్లా నందిగామ మండలం చేగూరులోని కన్హా శాంతివనంలో బస చేసిన ఉప రాష్ట్రపతిని వారు కలిశారు. ఈ సమావేశం సుమారు అరగంట పాటు కొనసాగింది. ఇందులో ఉప రాష్ట్రపతి జగదీప్ ధనఖర్ తో పాటు ఆయన ధర్మపత్ని సుధేష్ ధనఖర్, హార్ట్ఫుల్నెస్ మెడిటేషన్ గ్లోబల్ హెడ్ కమలేష్ జీ పటేల్, రిషబ్ కోఠారి, మరికల్ పోత సుధీర్ కుమార్, మధుసూదన్ రెడ్డి వంటి ప్రముఖులు కూడా పాల్గొన్నారు. ఈ సమావేశంలో దేశం, ప్రజాసేవలో పాలుపంచుకుంటున్న వ్యక్తుల మధ్య సంక్షేమ కార్యక్రమాలు, ప్రజల హితం కోసం తీసుకునే చర్యలు తదితర అంశాలపై చర్చలు జరిగాయి.

## రహదారికి మరమ్మతులు చేయండి




**కామేపల్లి, డిసెంబర్ 26, మహా:** ఖమ్మం–ఇల్లందు రహదారి పాత లింగాల క్రాస్ రోడ్ నుంచి మద్రిగూడెం గ్రామం వరకు ధ్వంసమైన రోడ్డుకు మరమ్మతులు చేయాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ డివిజన్ కార్యదర్శి వర్గ సభ్యులు ఎన్.వి. రాకేష్ డిమాండ్ చేశారు. మద్రిగూడెం ప్రాంతంలో మాస్ లైన్ ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించి, కామేపల్లి మండల పరిధిలోని ప్రధాన రహదారికి తక్షణ మరమ్మతులు చేపట్టాలని ప్రభుత్వాన్ని, ఆర్ అండ్ బీ అధికారులను కోరారు. రోజువారీ ప్రయాణం నరకంగా మారిందని, ప్రమాదాలు వరుసగా జరుగుతున్నా బాధ్యతగల వ్యక్తులు నిర్లక్ష్యం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాస్ లైన్ నాయకులు చల్ల రాజు, స్థానికులు రాయల వెంకన్న, రాయల నాగేశ్వరరావు, యజ్ఞేష్, మహేష్, ఉమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వంగవీటి వర్ధంతి వేడుకలు



**వైరా, డిసెంబర్ 26, మహా:** వైరా మండలంలో కాపు సమాజ ఆరాధ్య దైవం, ప్రజా నాయకుడు వంగవీటి మోహన్ రంగా 36వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర మున్నూరు కాపు సంఘ అధ్యక్షుడు మారెపు నాగభూషణం ముఖ్య అతిథిగా హాజరయ్యారు. జిల్లా కాపు సంఘ అధ్యక్షుడు వేణుమాధవ్, వైరా మున్సిపల్ చైర్మన్ యాదగిరి గౌడ్, మాజీ ఎమ్మెల్యే తిరుపతిరావు, గ్రామస్థాయి నేతలు వెంకటరమణ, కృష్ణమూర్తి, వసంతరావు తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో యువత, మహిళలు, కాపు సంఘ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని తమ మద్దతును తెలియజేశారు.

## తనికెళ్ళ లో జిల్లా స్థాయి యోగ పోటీలు

**కొణిజర్ల, డిసెంబరు 26, మహా:** తెలంగాణ యోగ ప్రచార సమితి ఆధ్వర్యంలో ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల స్థాయిలో యోగ పోటీలు నిర్వహణ. జనవరి 5, 2025న ఖమ్మం జిల్లా కొణిజర్ల మండలం తనికెళ్ల గ్రామంలో పోటీలు జరగనున్నాయి. ఎనిమిదేళ్ల నుండి అరవయ్యేళ్ల వయస్సు గలవారు పోటీల్లో పాల్గొనవచ్చు. ప్రతిభ చూపిన వారికి ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు ప్రదానం చేయబడతాయి. ప్రతి పాల్గొనే వ్యక్తికి పార్టిసిపేషన్ సర్టిఫికెట్ అందజేయబడుతుంది. పోటీల్లో పాల్గొనదలచిన వారు జనవరి 1, 2025 సాయంత్రం 5 గంటలలోపు తమ పేరును రిజిస్ట్రేషన్ చేసుకోవాలి. వివరాలకు సంప్రదించవలసిన నంబర్: 8106468801.

## వైరా ఆర్టీసీ బస్టాండ్లో జేబుదొంగల హల్చల్

**వైరా, డిసెంబర్ 26, మహా:** వైరా నియోజకవర్గ కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ లో జేబుదొంగల హల్చల్ చేశారు. ముగ్గురు ప్రయాణికుల వద్ద బ్యాగులు కట్ చేసి 60 వేల రూపాయల నగదు చోరీ చేశారు. కొణిజర్ల మండలం రామచంద్రాపురం గ్రామానికి చెందిన అడపా రంగనాయకులు ఖమ్మం వైపు వెళ్లే బస్సు ఎక్కుతుండగా, అతని వద్ద ఉన్న 54 వేల రూపాయల నగదు దొంగతనానికి గురైంది. వైరా మండలం గండగలపాడు గ్రామానికి చెందిన ఇద్దరు మహిళలు జగ్గయ్యపేట బస్సు ఎక్కుతుండగా, దొంగలు చాకుతో బ్యాగులు కట్ చేసి ఎనిమిది వేల రూపాయల విలువైన బంగారం, నగదు చోరీ చేశారు. బస్సులో టికెట్లు కొట్టేందుకు ప్రయాణికులు బ్యాగులు చూసుకోగా, నగదుతో పాటు ఆధార్ కార్డులు కూడా చోరీకి గురైనట్లు తెలిసింది. బాధితులు వెంటనే వైరా పోలీసులకు ఫిర్యాదు చేశారు.

## అనుమతులు లేకుండా విగ్రహాల ఏర్పాటు సరైనది కాదు..

### కాంగ్రెస్ పార్టీ నాయకులు నారపోగు వెంకట్ అభ్యంతరం



**తల్లాడ డిసెంబర్ 26 మహా న్యూస్:** ఖమ్మం జిల్లా తల్లాడ రింగ్ రోడ్డు సెంటర్ లో అనుమతులు లేకుండా విగ్రహాలను ఏర్పాటు చేయటంపై కాంగ్రెస్ పార్టీ నాయకులు, రాష్ట్ర సర్పంచుల ఫోరం మాజీ ఉపాధ్యక్షులు నారపోగు వెంకట్ అభ్యంతరం వ్యక్తం చేశారు. గురువారం ఆయన తల్లాడలో మాట్లాడుతూ గతంలో ఈ రింగ్ సెంటర్లో భారతరత్న, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని దళిత సంఘాలు, ప్రజాస్వామికి వాదులందరూ వినతులు అందిస్తే పట్టించుకోలేదని గుర్తు చేశారు. ప్రస్తుతం ఎటువంటి అనుమతులు లేకుండా బిజెపి నాయకుల విగ్రహాలను ఏర్పాటు చేయటం సహేతుకం కాదన్నారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం కాకుండా వేరే విగ్రహాలకు అనుమతులు ఇస్తే భవిష్యత్తులో తీవ్ర స్థాయిలో నష్టాలు జరిగే ప్రమాదం ఉందని ఆయన హెచ్చరించారు.

## విద్యుదాఘాతంతో చనిపోయిన రైతును ప్రభుత్వం ఆదుకోవాలి

### రైతు మృతదేహానికి నివాళులు అర్పించిన సీపీఎం నాయకులు



**పాలేరు, డిసెంబర్ 26, మహా:** కూసుమంచి మండలం ముత్యాల గూడెం గ్రామానికి చెందిన తాటికొండ రామారావు (50 సంవత్సరాలు) అనే రైతు వ్యవసాయ పనులు నిమిత్తం విద్యుత్ మోటార్ పెట్టటానికి వెళ్లి కరెంట్ షాక్ తగిలి మరణించటంతో ముత్యాలగూడెం గ్రామంలో రైతాంగం విషాదం అలుపుకుంది విషయం తెలుసుకున్న సిపిఎం పార్టీ పాలేరు డివిజన్ కార్యదర్శి బండి రమేష్, డివిజన్ నాయకులు బషీర్, రామారావు మృతదేహాన్ని ఇంటి వద్దకు వచ్చి సందర్శించి నివాళులర్పించారు. సంతాపాన్ని ప్రకటిస్తూ రమేష్ నిత్యం రాత్రి పగళ్ళు వ్యవసాయ పనులు చేసి రామారావు విద్యుత్ ఘాతానికి గురికావడం చాలా బాధాకరమని, ఇలా కరెంట్ షాక్కు గురై మరణించిన రైతులకు ప్రత్యేకమైనటువంటి నిధిని ఏర్పాటు చేసి వారి కుటుంబానికి 10 లక్షల రూపాయలు ప్రభుత్వం ఇచ్చి కుటుంబాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. **తుర్కగూడెంలో..**

కూసుమంచి మండలం తురకగూడెం గ్రామంలో సిపిఐఎం శాఖ సభ్యులు బుర్ర రామారావు మాతృమూర్తి బుర్ర రాములమ్మ మృతి చెందారు. ఈవిషయం తెలుసుకున్న సిపిఎం పార్టీ డివిజన్ నాయకులు శీలం గురుమూర్తి, మండల కార్యదర్శి తోటకూర రాజశేఖర్, మండల కార్యదర్శి వర్గ సభ్యులు తాళ్లూరి వెంకటేశ్వరరావు, సిపిఎం గ్రామ నాయకులు పుసూలూరి. ఉపేందర్ రావు, శాఖ సభ్యులు బంధుమిత్రులు పాల్గొని నివాళులర్పించారు.

## మెరుగైన వైద్య సేవలు అందించటమే ప్రధాన లక్ష్యం

**నేలకొండపల్లి, డిసెంబర్ 26 మహా:** ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందించటమే ప్రధాన లక్ష్యమని జిల్లా ఆసుపత్రుల సమన్వయ అధికారి డాక్టర్.కె. రాజశేఖర్ గౌడ్ పేర్కొన్నారు. స్థానిక కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ను గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పలు రికార్డులను పరిశీలించారు. ఓపీ వద్ద కు వెళ్లి రోగులకు అందుతున్న సేవల గురించి స్వయంగా అడిగి తెలుసుకున్నారు. అనంతరం వైద్యాధికారులు, సిబ్బందితో ప్రత్యేక సమాశం ను నిర్వహించారు. వారికి సూచనలు, సలహాలు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు...ఆసుపత్రులకు వచ్చే వారికి వైద్యసౌకర్యాలు అందించటంలో నిర్లక్ష్యం చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. వైద్యులు, సిబ్బంది సమయపాలన పాటించాలని సూచించారు. రోగులకు అవసరమైన మందులను సిద్ధంగా ఉంచినట్లు తెలిపారు. కార్పోరేట్ స్థాయిలో ప్రభుత్వ వైద్యశాలలో సేవలు అందిస్తున్నట్లు తెలిపారు.




# సీఎం కప్ 2024 పోటీలకు సర్వం సిద్ధం

## డిసెంబర్ 27 నుండి జనవరి 2 వరకు జరగనున్న పోటీలు

### 24 క్రీడాంశాల్లో 422 మంది క్రీడాకారులు రాష్ట్ర స్థాయి పోటీలకు అర్హత

### ఏర్పాట్లు పూర్తి చేస్తున్న తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ

**ఖమ్మం, డిసెంబర్ 26, మహా:** తెలంగాణ గ్రామీణ క్రీడా రంగాన్ని బలోపేతం చేయాలన్న లక్ష్యంతో.. మట్టిలో మాణిక్యాలను గుర్తించి వారి ప్రతిభకు ప్రోత్సాహం కల్పించాలన్న ఆశయంతో.. పల్లెల నుంచి ప్రపంచ ఛాంపియన్లను తీర్చిదిద్దాలన్న సంకల్పంతో.. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సీఎం కప్ 2024 రాష్ట్రస్థాయి పోటీలకు రంగం సిద్ధమవుతోంది. మొట్టమొదటిసారిగా గ్రామీణ స్థాయి నుండి నిర్వహిస్తున్న ఈ పోటీలు గ్రామస్థాయి, మండల స్థాయి మరియు జిల్లా స్థాయి పోటీలు పూర్తిచేసుకుని డిసెంబర్ 27 నుండి జనవరి 2 వరకు రాష్ట్రస్థాయి పోటీలు ఒక పండుగ వాతావరణం లో నిర్వహించుకోబోతున్నారు.

ఖమ్మం జిల్లా నుండి 24 క్రీడాంశాల్లో 422 మంది క్రీడాకారులు రాష్ట్ర స్థాయి పోటీలకు అర్హత పొంది, పాల్గొననున్నారు. ఇందులో పాల్గొంటున్న దాదాపు రెండు లక్షల మంది కి పైగా క్రీడాకారుల సమాచారాన్ని గేమ్స్ మేనేజ్మెంట్ సిస్టం ద్వారా సంక్షిప్తం చేయడం, క్రీడాకారులకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన సేవలు అందజేయడం క్రీడలకు ఆధునిక సాంకేతిక హంగులు సమకూర్చడం రాబోయే తరానికి దిక్సూచిలా తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ కృషి చేస్తోంది. ఈ క్రీడల్లో పాల్గొని క్రీడాకారులకు ఎటువంటి ఇబ్బందులు రాకుండా అన్ని ఏర్పాట్లు



పూర్తి అవుతున్నాయి. వివక్షతకు తావు లేకుండా పారా క్రీడాంశాలో పోటీలు నిర్వహించుకోవడం ఈ సీఎం కప్ పోటీలో మరో ప్రత్యేకత. ఒక యజ్ఞం లాగా నిర్వహిస్తున్న ఈ సీఎం కప్ 2024 విజయవంతం చేయడంలో యావత్తు తెలంగాణ క్రీడా సంఘాలు, పీఈటీలు ఫిజికల్ డైరెక్టర్లు స్వచ్ఛంద సంస్థలు పలువురు క్రీడాభిమానులు పాలుపంచుకుంటున్నారు.

# ఆశా వర్కర్ల సమస్యల పట్ల సీఎం స్పందించాలి

**తమ్మినేని వీరభద్రం**







**ఖమ్మం, డిసెంబరు 26, మహా:** కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఆశా వర్కర్లకు ఫిక్స్డ్ వేతనం నిర్ణయిస్తారని ఇతర సౌకర్య కల్పిస్తామని ఎన్నికల ముందు హామీ ఇవ్వడం జరిగింది హామీను అమలు చేయాలని తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా బస్సుయాత్రాన్ని నిర్వహించడం జరుగుతుంది. దానిలో భాగంగా ఈరోజు ఖమ్మం నగరానికి బస్సు జాత చేరుకోవడం జరిగింది ఈ బస్సు జాతకు సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం సంఘీభావాన్ని ప్రకటించి మద్దతుగా పాల్గొనడం జరిగింది. పెవిలియన్ గ్రౌండ్ నుంచి ప్రదర్శనగా మంచి కంటి భవనంకి చేరుకొని అక్కడ సభను నిర్వహించడం జరిగింది. ఈ సభలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, మాట్లాడుతూ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఆశాల సమస్యల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నదని బిఆర్ఎస్ కంటే మా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే మెరుగైన సౌకర్యాలు కల్పిస్తుందని, ఆశాలకు వేతనాలు పెంచడంతో పాటు ఉద్యోగ భద్రత కల్పిస్తామని కాంగ్రెస్ తన ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపర్చింది. ఆశాల ఓట్లతో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. కానీ ఆశాల సమస్యలు మాత్రం నేటికీ పరిష్కారం చేయలేదు. ఈ కాలంలో ఆశాలకు ఫిక్సిడ్ వేతనం రూ.18,000/-లు నిర్ణయం చేయాలని, ఇతర సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఆరోగ్య శాఖా మంత్రి గారికి, రాష్ట్ర ఉన్నతాధికారులకు మరియు రాష్ట్ర వ్యాప్తంగా ఎమ్మెల్యేలకు, మంత్రులకు ఆశాలు అనేకసార్లు వినతిపత్రాల ద్వారా విజ్ఞప్తులు చేశారు.

**ఆశాల హక్కులను కాలరాస్తున్న బిజెపి: పాలడుగు భాస్కర్**

దేశవ్యాప్తంగా స్కీం వర్కర్ల సమస్యల పైన సిఐటియు అనేక పోరాటాలు నిర్వహించింది. ఫలితంగా 2013లో జరిగిన 45వ ఇండియన్ లేబర్ కాన్ఫరెన్స్ సమావేశం స్కీం వర్కర్లలో భాగమైన ఆశాలను కార్మికులుగా గుర్తించాలని, కనీస వేతనం, పిఎఫ్, ఎఈఎస్ఐ, ఉద్యోగ భద్రత కల్పించాలని ఎనైచ్యాం స్కీంను ప్రైవేటీకరణ చేయకూడదని తీర్మానం చేసింది. ఆ తర్వాత 2014లో కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. 10 సంవత్సరాలు దాటింది. కానీ 45వ ఐఎల్సి సిఫారసులు మాత్రం అమలు చేయలేదు. దీనివల్ల తెలంగాణతో పాటు దేశవ్యాప్తంగా 10 లక్షల మంది ఆశాలు నష్టపోతున్నారు. కరోనా కాలంలో ఆశాల శ్రమను గుర్తించి డబ్ల్యుహెచ్ఎ గ్లోబల్ లీడర్స్ అని ఆశాలకు అవార్డును ప్రకటించింది. కానీ మన కేంద్ర ప్రభుత్వం నేటికీ ఆశాల శ్రమను గుర్తించడానికి సిద్ధపడట్లేదు. పైగా ఎనౌచ్యాం స్కీంకు బడ్జెట్ను తగ్గిస్తున్నది. 19 సంవత్సరాల నుండి పని చేస్తున్న ఆశాలకు అత్యంత దుర్మార్గంగా కేవలం రూ.3,000/- లు మాత్రమే పారితోషికాలు చెల్లిస్తున్నది. పారితోషికాల పద్ధతిని రద్దు చేసి పెరిగిన ధరలకనుగుణంగా ఆశాలకు కనీస వేతనం నిర్ణయించాల్సిన కేంద్ర ప్రభుత్వం ఇది నా బాధ్యత కాదని బాధ్యతారహితంగా వ్యవరిస్తున్నది. ఇప్పుడు 29 కార్మిక చట్టాలను రద్దు చేసి 4 లేబర్ కోడ్స్ను తెచ్చింది. సంఘం పెట్టుకునే హక్కు సమ్మె చేసే హక్కు లేకుండా చేసి కార్మిక హక్కులను మొత్తం కాలరాయాలని నిర్ణయం చేసిందను వారు విమర్శించారు. సిఐటియు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు తుమ్మ విష్ణువర్ధన్, కళ్యాణ వెంకటేశ్వరరావు, ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు జె.మంగమ్మ, కార్యదర్శి బి.అమల, శ్రామిక మహిళా జిల్లా నాయకురాలు పి.రమ్య, సిఐటియు జిల్లా నాయకులు వై విక్రమ్ తిరుమల చారి, సిహెచ్ విటల్, పెరుమాళ్ల పల్లి మోహన్ రావు,జిల్లా ఉపేందర్, మూదాం శ్రీను, శీలం నరసింహారావు, చంద్రశేఖరు ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకులు రమణ, కమల, రాణి, రాధ,విజయ తదితరులు పాల్గొన్నారు.

# కమ్యూనిస్టుల పురోగమనమే దేశానికి రక్ష

- కమ్యూనిస్టుల త్యాగాలతో పునీతమైన
- తెలంగాణ :సి.పి.ఐ పోరాటాలు సువర్ణాక్షర లిఖితం
- ఎర్రజెండాల ఐక్యతేదేశానికి ప్రత్యామ్నాయం
- ఆర్.ఎస్.ఎస్. తో దేశాని పొంచివున్నప్రమాదం
- శతజయంతిసభలో కూనంనేని



**ఖమ్మం , డిసెంబర్ 26, మహా:** కమ్యూనిస్టుల పురోగమనమే దేశానికి రక్షఅని యావత్తోశంలో కమ్యూనిస్టుల అవసరం పెరుగుతుందని పురోగమనం తప్పదని భారత కమ్యూనిస్టుపార్టీ సి.పి..ఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు తెలిపారు. ఎ99 ఏళ్ళ కమ్యూనిస్టుపార్టీ సుదీర్ఘచిరత్రలో అనేక పోరాటాలు, ప్రజా ఉద్యమాలు, త్యాగలున్నాయని కార్మిక, కర్షక హక్కుల కోసం పోరాడిన ఏకైక పార్టీ సి.పి.ఐ మాత్రమేనన్నారు. భారత కమ్యూనిస్టుపార్టీ శతవంత సంవత్సరలోకి అడుగిడుతున్న సందర్భంగా గురువారం సి.పి.ఐ ఖమ్మం జిల్లా సమితి ఆధ్వర్యంలో భారీ ప్రదర్శన నిర్వహించారు. పాత ధర్నా చౌక్ నుండి భక్తరామదాసు కళాక్షేత్రం వరకు సాగిన ప్రదర్శన అనంతరం భక్తరామదాసు కళాక్షేత్రంలో సి.పి.ఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేస్ అధ్యక్షతన జరిగిన సభలో కూనంనేని మాట్లాడుతూ పార్టీ పుట్టుక నుంచి అనేక నిర్బంధాలను ఎదుర్కొన్నదని దాదాపు ఒకే సమయంలో సమయంలో ఆవిర్భవించిన ఆర్.ఎస్.ఎస్. దేశ విచ్చిన్నాన్ని కోరుకుంటే భారత కమ్యూనిస్టుపార్టీ కార్మికులు, కర్షకులు, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం పనిచేసిందన్నారు. అదే సమయంలో కాంగ్రెస్ పార్టీ సంపన్నవర్గాల కోసం పనిచేసిందని టాట, బిర్లా, గోయంకా, మఫత్లాల్ లాంటి పారిశ్రామిక వేత్తల కోసం కాంగ్రెస్ పనిచేసిందన్నారు. సంపూర్ణ స్వాతంత్ర్య నినాదం కూడా కమ్యూనిస్టులదేనని కూనంనేని తెలిపారు. కమ్యూనిస్టుల పోరాట ఫలితంగా అనేక చట్టాలొచ్చాయని అనేక సంక్షేమ పథకాలు అమలయ్యాయని సాంబశివరావు తెలిపారు. ప్రపంచ చరిత్రలో వినుతికెక్కిన తెలంగాణా రైతాంగ సాయుధపోరాటం తెలంగాణ ప్రజల జీవన గతిని మార్చిందని ఈ పోరాటంలో అనేక వేలమంది అమరులయ్యారని ఆయన తెలిపారు. ఈ సభలో సి.పి.ఐ సీనియర్నాయకులు పువ్వాడనాగేశ్వరరావు, సి.పి.ఐ రాష్ట్ర కంట్రోల్ కమీషన్ ఛైర్మెన్ మహ్మద్ మౌలానా ప్రసంగించగా రాష్ట్ర సమితిసభ్యులు జమ్ముల జితేందర్రెడ్డి, యర్రాబాబు, ఎస్.కె. జానిమియా, ఏపూరిలతాదేవి, కొండపర్తిగోవిందరావు, సిద్దినేని కర్ణకుమార్, జిల్లాకార్యవర్గసభ్యులు, ప్రజాసంఘాల బాధ్యులు వేదికపై ఆశీనులయ్యారు. ఈ సందర్భంగా కమ్యూనిస్టుపార్టీలో పనిచేసిన పువ్వాడనాగేశ్వరరావు, మహ్మద్ మౌలానా, డాక్టర్ పి. గోర్కీ సహా 39 మంది సీనియర్ కమ్యూనిస్టులను సన్మానించారు.

# భారత కమ్యూనిస్టు పార్టీకి పురోగమనమే తప్ప తిరోగమనం లేదు

**సీపీఐ మండలం కార్యదర్శి కర్నాటి భాను ప్రసాద్**



**నేలకొండపల్లి, డిసెంబర్ 26 మహా:** ప్రజల కొరకు సర్వం ఒడ్డి పోరాడిన వేలాది మంది త్యాగాధనలకు కాణాచి కమ్యూనిస్టు పార్టీ. భారత కమ్యూనిస్ట్ పార్టీకి భవిష్యత్ లో పురోగమనమే తప్ప తిరోగమనం లేదు అని సీపీఐ మండల కార్యదర్శి కర్నాటి భాను ప్రసాద్ తెలిపారు. గురువారం మండల కేంద్రంలో లోని కర్నాటి క్రిష్ణయ్య నగర్ లో సీపీఐ శత వసంతాల సందర్భంగా మండలం సహాయ కార్యదర్శి మారిశెట్టి వేంకటేశ్వరరావు ఆధ్వర్యంలో భారత కమ్యూనిస్ట్ పార్టీ నూతన పార్టీ దిమ్మెను ఏర్పాటు చేశారు. పార్టీ నూతన దిమ్మెను భాను ప్రసాద్ ఆవిష్కరించి అరుణ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు... భారత కమ్యూనిస్ట్ పార్టీ ఏర్పడి వంద సంవత్సరాల అయినది అని ఈ శత వసంతాల లో శక్తివంతమైన నాయకులు వారి త్యాగాలు కమ్యూనిస్ట్ పార్టీ ని చరిత్ర శిఖరాన నిలిపాయి అని తెలిపారు.సీపీఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు కనకబండి సీతారాములు, సిపిఎం మండల నాయకులు పగిడికత్తుల నాగేశ్వరరావు, మండల కౌన్సిల్ సభ్యులు, కర్నాటి నళిని రాణి,మేకల పుల్లయ్య, రాయల మాధరావు, పొలంపల్లి నారాయణ,పలాపాటి అశోక్, మండలం నాయకులు చెన్నబోయిన మల్లయ్య, చావా గణపతి, నంబూరి నారాయణ, ముత్యాల వేంకటేశ్వర్లు పాల్గొన్నారు

# ఖమ్మం మార్కెట్ లో బజాజ్ ఎలక్ట్రికల్ ఆటోలు



**ఖమ్మం సిటి, డిసెంబర్ 26: మహా:** బజాజ్ డివిజన్, ఆటో రంగంలో ప్రముఖ సంస్థ, తమ 3 వీలర్ ప్యాసింజర్, కమర్షియల్ ఎలక్ట్రికల్ ఆటోల్ని వెంకటరమణ ఆటోమొబైల్స్ ద్వారా ఖమ్మం మార్కెట్ లోకి విడుదల చేసింది.ఈ సందర్భంగా, బజాజ్ డివిజన్ ఆర్ఎమ్ శ్రీ బాభి మాట్లాడుతూ, 70 సంవత్సరాల సర్వీస్ ఉన్న బజాజ్, కస్టమర్ల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి చెందుతూ ప్రస్తుతం 95% మార్కెట్ భాగస్వామ్యాన్ని కలిగి ఉందని తెలిపారు. ఆయన మరింత వివరంగా మాట్లాడుతూ, వెంకటరమణ ఆటోమొబైల్స్ తమ డబుల్ డెక్కర్ షోరూమ్ ను అందుబాటులోకి తెచ్చినట్లు ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో, సంస్థ ఉద్యోగులు, సీఈఓలు, జి.ఎం లు, మేనేజర్ లు, బజాజ్ కంపెనీ ఉద్యోగులు, వివివిసి గ్రూప్ చైర్మన్ శ్రీమతి వంకాయలపాటి ద్రౌపతి పాల్గొన్నారు.

# సమ్మెతో నిలిచిన చదువులు



**చర్ల, మహా:** సమగ్ర శిక్షా అభియాన్ ఉద్యోగుల సమ్మెతో చర్ల కస్తూర్బా పాఠశాలలో విద్యా భోదన నిలిచింది.వారి సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఉద్యోగులు ఈ నెల 10 వ తేదీ నుండి సమ్మెకు దిగారు. ఈ సమ్మె 17 వ రోజుకు చేరుకుంది. కస్తూర్బా పాఠశాలలో విధులు నిర్వహించే ఉపాధ్యాయులు, సిబ్బంది సర్వ శిక్షా అభియాన్ క్రింద కు రావడంతో వీరంతా విధులను బహిష్కరించి గత 17 రోజులుగా భద్రాద్రి కొత్తగూడెం కలెక్టరేట్ వద్ద నిర్వహిస్తున్న సమ్మె శిబిరంలో పాల్గొంటున్నారు. దీంతో గత 17 రోజులుగా విద్యాభోదన నిలిచింది. కేవలం ఇద్దరు డ్యూటీ టీచర్స్ తో ఇన్ని రోజులు విద్యార్ధులకు బోధించకుండా వారితో పాఠ్యాంశాలను మాత్రమే చదివించారు. రోజులు గడుస్తున్నా ప్రభుత్వం సమస్య పరిష్కారంపై దృష్టి సారించకపోవడంతో రేపటి నుండి డ్యూటీ టీచర్స్ సైతం సమ్మెకు దిగనున్నారు. ఫలితంగా పూర్తిస్థాయిలో విద్యాబోదన నిలిచిపోనుంది. ఇప్పటికే ప్రభుత్వం పదవ తరగతి, ఇంటర్ మీడియట్ పరీక్షల తేదీలను ప్రకటించింది. ఈ నేపథ్యంలో పరీక్షల సమయం దగ్గర పడుతున్నందున ఉపాధ్యాయుల సమ్మె తమ భవిష్యత్తు పై ప్రభావం చూపుతుందన్న ఆందోళన విద్యార్థులు, తల్లితండ్రులలో నెలకొంది. దీంతో గురువారం తరగతులను బహిష్కరించి పాఠశాల ఎదుట విద్యార్ధులు ఆందోళన నిర్వహించారు. పాఠశాల ఆవరణలోని ప్రధాన గేటువద్ద ప్రభుత్వ విదానాలకు నిరసనగా నినాదాలు చేసారు. ప్రభుత్వం చొరవ చూపి ఉపాధ్యాయుల సమస్యలను తీర్చడం ద్వారా సమ్మె ను విరమింప చేసి తమ తరగతులు సాఫీగా జరిగే విధంగా చూడాలని ప్రభుత్వానికి విద్యార్ధులు విజ్ఞప్తి చేసారు.

# పల్లెల్లో రెపరెపలాడిన ఎర్రజెండా

**చర్ల,మహా :** భారత కమ్యూనిస్టు శత వంసతాల వేళ మండల పరిధిలోని పల్లెల్లో సిపిఐ ఎర్రజెండాలు రెవరెపలాడాయని ఆ పార్టీ రాష్ట్ర సమితి సభ్యులు, భద్రాచలం డివిజన్ కార్యదర్శి కల్లూరి వెంకటేశ్వరరావు అన్నారు.ఈ సందర్భంగా గురువారం స్థానిక సిపిఐ కార్యాలయంలో మండల కార్యదర్శి నూపా పోతయ్య నూరేళ్ల ఎర్రజెండాను ఎగురువేశారు. అనంతరం కల్లూరి మాట్లాడుతూ సిపిఐ నూరేళ్ల పార్టీగా అవతరించడం ఆనందంగా ఉందని, ఆ పార్టీలో తాను ఉండడం గర్వకారణంగా ఉందన్నారు. దేశస్వాతంత్ర్యానికి పూర్వమే ఏర్పడిన సిపిఐ పార్టీ భారత దేశస్వాతంత్ర్య ఉద్యమంలో కీలకభూమికి పోషించి%శీ% దన్నారు. బ్రిటీష్ దొరలను ఎదురుంచి తుపాకీ తూటాలకు గుండెలను ఎదురుగా నిలిపిన ఎందరో త్యాగధనులు ఈ పార్టీకి సంపద అని గుర్తు చేసుకున్నారు. భూమి, భుక్తి కోసం పేద ప్రజల బ్రతుకుల బాగుకోసం సిపిఐ తొలినాళ్ల నుండి నేటి వరకు అనేక పోరాటాలు నిర్వహించిందని, ఇప్పటికే అదే నినాదంతో ప్రజాక్షేత్రంలో వందేళ్లు పార్టీకి ఉందన్నారు. మారుమూల ఏజెన్సీ ప్రాంతంలో నిరక్షరాస్యులైన ప్రజలకు సేవచేస్తూ వారి హక్కుల సాధనకు కృషి చేస్తున్న పార్టీ అన్నారు. అనేక భూ పోరాటాలు నిర్వహించి వేలాది ఎకరాల భూములను పేదలకు వంచిన చరిత్ర సిపిఐ పార్టీదే అన్నారు. కార్మికులు, వ్యవసాయ కూలీలు, చిన్న సన్నకారు రైతుల సమస్యలు, పోడుభూముల పట్టాల సాధనకు ఎన్నో పోరాటాలు చేసినట్లు చెప్పారు. ఆ పోరాట పటిమి రాబోయే రోజుల్లో కూడా ఇదే తరహాలో కొనసాగుతుందన్నారు. ఢిల్లీ నుండి గల్లీ దాకా ఎర్రజెండా అవసరం ఉందని గుర్తిస్తున్నారని...ఈ దేశానికి ఏకైక ప్రత్యామ్నాయం ఎర్రజెండానే అని చెప్పారు. ఈ కార్యక్రమంలో నాయకులు అడ్డగర్ల తాతాజీ, పాలంచ రామారావు, నూప తిరుపతి, నూపా రాము, కోడిరెక్కల రాజారావు, కట్టం నాగేశ్వరరావు, ఆంద్రు వామనరావు, నల్లూరి కృష్ణార్జున రావు, చల్లా లక్ష్మీ నారాయణ, మునిగెల రామారావు, కోటి ముత్యాలరావు, ఉప్పులూరు నాగరాజు, పొడియం ఆదిలక్ష్మి, కాకర్ల అనసూయ, గాయం సీతారామ, వయ్యావుల జయమ్మ, కల్లూరి సీతారాములు, భుజంగరావు, సున్నం బుజ్జి, మడి చుక్కయ్య, బాలరాజు, వీరేంధర్, స్వామి, నందన్, తేజ, తరుణ్, సారయ్య, దుర్గయ్య, మల్లా నాగేశ్వర రావు, మునిగల సతీష్, సినిడి దుర్గారావు, కోట శంకర్, వెంకట నర్సమ్మ, నానిపెల్లి భద్రం, బుడిగి గణేష్, నాగమ్మ,తులశమ్మ, సమ్మక్క స్వప్న, భద్రమ్మ, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.




# డైట్‌కు మహార్దశ



## మంత్రి తుమ్మల కృషితో మారిన విద్యార్థుల దిశ

## 8.62కోట్ల అభివృద్ధి పనులకు నేడు శ్రీకారం



**ఖమ్మం, డిసెంబరు 26, మహా:** జిల్లా కేంద్రమైన ఖమ్మంలోని డైట్ కళాశాలకు మహార్ధశ లభించింది. కాంగ్రెస్ ప్రభుత్వం విద్యకు అధిక ప్రాధాన్యతనిస్తున్న క్రమంలో ఇటీవల కాలంలో రాష్ట్రవ్యాప్తంగా పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు క్షేత్రస్థాయికి చేరుతున్నాయి. రాష్ట్రంలోని రెండు కళాశాలలకు సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ హెూదా లభించగా... అందులో ఖమ్మం నగరంలోని డైట్ కళాశాల ఒకటి. ఈ నేపథ్యంలో నిధులు తీసుకొచ్చి వాటిని అభివృద్ధి చేసేందుకు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కంకణం కట్టుకున్నారనే చెప్పుకోవచ్చు. జిల్లా విద్యా శిక్షణ సంస్థ (డిస్ట్రిక్ట్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఎడ్యుకేషన్ అండ్ ట్రైనింగ్) ఖమ్మంలో 1990%-%91 సంవత్సరంలో ప్రవేశపెట్టబడింది. దీని ప్రధాన ఉద్దేశం జిల్లా స్థాయిలో విద్యా శిక్షణ కార్యక్రమాలను ప్రోత్సహించటం కోసం నెలకొల్పారు. అప్పుడు టిటిసి కోర్సు ఒక సంవత్సరం గా ఉండేది 150 సీట్లు ఉండేవి. ఈ సంస్థ అప్పటి నుండి ఉపాధ్యాయ శిక్షణకు ప్రాముఖ్యత ఇచ్చి, నాణ్యమైన విద్యావ్యవస్థను స్థాపించేందుకు దోహదపడింది. 1991లో, టేకులపల్లి గ్రామంలో కొత్త భవనాలు ఏర్పాటు చేయబడ్డాయి. ఈ భవనాలు, శిక్షణా కార్యక్రమాలను నిర్వహించేందుకు, ఉపాధ్యాయులకు నైపుణ్యాభివృఆద్ధి, విద్యా శిక్షణ, పరిశోధనలు మరియు ఆవిష్కరణలు అందించేందుకు ఉపయోగపడుతున్నాయి. 1990లో డైట్ గా నామకరణం జరిగింది. 2000 సంవత్సరంలో డిప్లమా ఇన్ ఎడ్యుకేషన్ కోర్సు అంటే డి. ఈ. డి కోర్సు మొదలైంది. ఇది రెండు సంవత్సరాల కోర్సు దీనిలో సీట్లు 100 అంటే మొదటి సంవత్సరం 100 రెండో సంవత్సరంలో 100 మంది విద్యార్థి ఉపాధ్యాయులతో 200 మంది విద్యార్థి ఉపాధ్యాయులు ఈ కళాశాల యందు విద్యార్థి ఉపాధ్యాయు లుగా శిక్షణ పొందుతూ ఉన్నారు. తరువాత జరిగిన మార్పులలో 2014%-%15 విద్యా సంవత్సరంలో డీఎడ్ కోర్సు డి ఈ ఎల్ ఎడ్ కోర్సుగా మారింది అంటే డిప్లొమా ఇన్ ఎలిమెంటరీ ఎడ్యుకేషన్ కోర్సుగా రూపొందింది. ఈ కోర్సు నందు కూడా మొదటి సంవత్సరం 100 సీట్లు రెండవ సంవత్సరం 100 సీట్లు ఉన్నాయి. వీటిలో 50 సీట్లు తెలుగు మీడియం 50 సీట్లు ఇంగ్లీష్ మీడియం విద్యార్థుల కొరకు కేటాయించారు. ఈ కోర్సు అదే విధముగా కొనసాగుతూ ఉన్నది. ఈ భవనాలు విద్యా శిక్షణలో వృత్తి పూర్వ, వృత్యంతర శిక్షణ కార్యక్రమాలను నిర్వహించే ఒక ముఖ్య కేంద్రంగా మారాయి.

### కొత్త కోర్సులతో కొంత ఉపాధి

ప్రస్తుతం డైట్‌లో డిఈడీ కోర్సు మాత్రమే నిర్వహిస్తుండగా... ఇక నుంచి సీఈఓతో డిప్లొమా ఇన్ ప్రీ స్కూల్ఎడ్యుకేషన్ (డీపీఎస్ఈ) కోర్సు కూడా రానున్నది. దీని ఆధారంగా అంగన్‌వాడి పిల్లలకు, ఎల్‌కెజీ పిల్లలకు బోధించేందుకు అవసరమైన టీచర్లు సన్నద్ధమవు తుంటారు. వీటితో పాటు ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లలకు కూడా ఉపాధ్యాయులకు శిక్షణనివ్వనున్నారు.

### కల్పించనున్న సౌకర్యాలివే...

డైట్ కళాశాల సీఈఓగా అభివృద్ధి చెందటంతో అదనపు తరగతి గదులు, లైబ్రరీ రూమ్-1, కంప్యూటర్ రూమ్-1, సెమినార్ హాల్, ల్యాబ్‌లు -2, స్పెషల్ ఎడ్యుకేషన్‌యూనిట్ -1, రీసెర్చ్ అండ్ ఎన్నివేషన్ సెంటర్-1, ప్రహారీగోడ, ప్రస్తుతం ఉన్న డైట్ కళాశాలకు మరమ్మత్తులు చేపట్టనున్నారు. అదే విధంగా మరుగుదొడ్ల నిర్మాణం, ఉన్న వాటికి మరమ్మత్తులు చేపట్టనున్నారు. మంచినీరు సౌకర్యం, పార్కింగ్ సౌకర్యం, క్యాంటీన్ తదితర సౌకర్యాలు కల్పించనున్నారు.

### తుమ్మల కృషి

మంత్రి తుమ్మల నాగేశ్వరరావు డైట్ కళాశాలకు నిధులు మంజూరయ్యేలా కృషి చేశారు. ఈ క్రమంలోనే 8.62కోట్ల రూపాయల నిధులు మంజూరు కాగా... వివిధ రకాల పనులు చేసేందుకు ప్రతిపాదనలు తయారు చేసి సిద్ధం చేయగా.. నేడు ఆ పనులకు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు శంకుస్థాపన చేయనున్నారు.